



**"రాజేష్! చాలాకాలం తర్వాత నిన్ను చూశాను. చాలా సంతోషం. ఎలాగో తీరిక చేసుకుని ఇంత కాలానికి వచ్చావు" అన్నాడు గోపాల్.**

"నాకైతే ఈ మట్టిని ఒంటికి పులుముకోవాలన్నంత ఆనందంగా ఉందనుకో. దూరంగా ఉన్నంతకాలం అనిపించలేదుగానీ, ఈ గడ్డపైన కాలు మోపగానే నాకనిపిస్తున్నది. నేనెంత పోగొట్టుకున్నానో అని - ఊ ఇప్పుడు చెప్పు ఏమిటి మన ఊరి విశేషాలు? ఈ పదేళ్ళలో అంతటా మారినా మన ఊళ్ళోమాత్రం చెప్పుకోదగ్గ మార్పులేవీ కనిపించటం లేదురా. ఇంకేమిటి సంగతులు చెప్పు" అడిగాడు రాజేష్.

"నీ రాకే ఒక విశేషం. ఊరకరారు మహానుభావులన్నట్టు, ఏం? ఇంతకాలానికి స్వంత ఊరుమీద గాలి మళ్ళింది?"

"మా మరదలి పెళ్ళి నెల్లూరులో జరిగింది. ఇంత దూరం వచ్చి రెండు గంటల ప్రయాణమేగదా అని శ్రీకొలను గూడా వచ్చాను. ఊ .. చెప్పు! మనవాళ్ళంతా ఎక్కడెక్కడున్నారు?"

'అవన్నీ తర్వాత చెప్తాగానీ, ముందు నువ్వు ఇంట్లోకి రా.. నాకు మాత్రం చాలా ఆనందంగా ఉందిరా. ఈ ఊరునీ, నీ బాల్యమిత్రుడినీ గుర్తుంచుకుని వచ్చినందుకు."

'భలేవాడివి గోపాల్! ఇది నా జన్మభూమి. జన్మభూమిని, కన్న తల్లిని ఎవరైనా మరుస్తారా? ఇంతకు నీ సంగతేమిటీ? ఏం చేస్తున్నావు? అమ్మా నాన్న బాగున్నారా? చెల్లి ఏం చేస్తోంది? పెళ్ళి అయిందా తనకు?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించాడు రాజేష్.

"అదంతా పెద్ద కథలే రాజేష్. తర్వాత చెప్తా. ముందు కాళ్ళు కడుక్కో. ఎప్పుడనగా భోంచేశావో ఏమో.. భోజనం చేద్దాం.." అని లోపలికి దారితీశాడు గోపాల్.

భోజనాలయ్యాక మిత్రులిద్దరూ ఆరుబయట వెన్నెల్లో మంచాలేసుకుని కబుర్లలో పడ్డారు.

"ఆ ఇప్పుడు చెప్పు గోపాల్! అక్కడ శూన్యంలోకి చూస్తూ కూచోనుంది మీ చెల్లి

సునీత కదూ! ఎంతో చలాకీగా ఉండేది. తనకేమైంది? అమ్మ కూడా అలా నీరసంగా వుంది. నాన్నగారెప్పుడు పోయారు?" అంటూ ఆత్రుతగా ప్రశ్నించాడు రాజేష్.

"చెప్తారా! నీ దగ్గర నాకు దాపరిక మెందుకు?" అంటూ గతంలోకెళ్ళి పోయాడు గోపాల్.

"నీకు తెలుసుకదా! మా నాన్నకు మొదటినుంచీ భక్తి ఎక్కువనీ, పూజలెక్కువగా చేసేవాడనీ, అ పూజలే మా కొంప ముంచాయి".

"అంటే! నాకర్థంకావటం లేదురా గోపాల్! పూజలు చేస్తే మేలు జరుగుతుంది కదా! దానివలన మీ కుటుంబానికొచ్చిన ఆపద ఏమిటి?" అడిగాడు రాజేష్.

"అదే చెప్తున్నా, ఏదైనా వ్యసనంగా మారకూడదు. కానీ, మా నాన్నకి భక్తి ఒక వ్యసనంగా మారింది. ఈ మితిమీరిన పూజలవల్లనే మేమందరికీ విరోధులమయ్యాం రాజేష్!"

"అదేమిటి?"

"చెప్తా విను. నాన్న ప్రతిరోజూ ఇంట్లోనే పూజ చేసేవారు. అప్పటికి ఆయనకు భక్తి ముదరలేదు. అప్పుడు మా జీవితాలు ప్రశాంతంగా గడిచిపోయేవి. అమ్మా, నాన్న, చెల్లీ, నేనూ సంతోషంగా ఉండేవాళ్ళం. రోజులు హాయిగా గడిచిపోయేవి. ఇలా వుండగా మా దురదృష్టమో ఏమో ఒకరోజు మా ఊరికొక స్వామీజీ వచ్చారు. ఆయన ప్రతిరోజు శక్తి పూజలు చేసేవారు. నాన్న కూడా ఆయన దగ్గరకెళ్ళటం మొదలెట్టి క్రమంగా ఆయన ప్రభావానికి లోనయ్యారు. గంటలు తరబడి పూజలో నిమగ్నమై ఆఫీసుకు ఆలస్యంగా వెళ్ళేవారు. యాజమాన్యం మాత్రం ఎంతకాలం సహిస్తుంది? పై అధికారులు మందలించే వాళ్ళు. ఫలితంగా నాన్న వాలంటరీ రిటైర్ మెంటు పుచ్చుకున్నారు. కొద్దిపాటి పెన్షన్‌తో ఎలాగో కుటుంబం గడిచేది. చెల్లి చదువు హైస్కూలు వరకుమాత్రమే సాగింది. స్వామీజీ ఊరినుంచి నిష్క్రమించినా నాన్నలో మాత్రం మార్పు రాలేదు. ఇంట్లో పూజలకు రానురాను ఖర్చు ఎక్కువ కాసాగింది. పాపం, మా అమ్మ చాలా పొదుపుగా సంసారం గడుపు కొస్తున్నా పేదరికపు నీడలు మా ఇంటి చుట్టూ తారట్లాడాయి. మన పల్లెల్లో ఏదైనా వేలం వెర్రిరా. రాజేష్! ఈ రోజు నెత్తిన పెట్టుకుని పూజించినవాళ్ళను, రేపు అధఃపాతాళానికి తోసెయ్యగలరు. సరిగ్గా నాన్న విషయంలో కూడా అలాగే జరిగింది, రాజేష్!

అయ్యవారు పూజ చేసి కుంకుమ ఇస్తే, మా అబ్బాయికి మంచి ఉద్యోగం వచ్చిందని ఒకరూ, మా అమ్మాయికి పెళ్ళి కుదిరిందని ఒకరూ, మొండి బాకీలు వసూలయ్యాయని మరొకరూ, ఇలా జనానికి నాన్నా మీద గురి కుదిరి రాసాగారు. అలా వచ్చేవాళ్ళు కూరా, నారా, పాలూ, పెరుగుతో బాటు కాస్తో, కూస్తో ముట్టచెప్పేవారు. దాంతో కుటుంబం ఎలానో సాఫీగా సాగిపోతూ ఉండేది.


ఒకరోజు ఒక పెద్దమనిషి అడిగిన వెంటనే నాన్నకు వంట్లో బాగోలేక పూజ చేయలే దనటం, కాకతాళీయంగా అదే రోజు రాత్రి ఆ ఆసామి పొలంలో గడ్డివామి తగలబడి పోయింది. దాంతో ఆ పెద్దమనిషి ఉగ్రుడై తన నష్టానికి కారణం నాన్న పూజ చేయకపోవడ మేనని ప్రచారం చేసి, అంతటితో ఆగక ఒక రాత్రి మా ఇంటిపైకి దాడి చేశాడు. ఇలానే ఖర్మం జాలక ఏదో చెడు జరిగినవాళ్ళు కూడా అతనికి తోడయ్యారు. ఫలితం మా ఇల్లు మా కళ్ళముందే దగ్ధం కావటం. మేమంతా దిక్కుతోచక భయపడిపోయాం.

మా మానాన మేము బతుకుతుంటే వాళ్ళే వచ్చి పూజలు చేయించుకుని కుంకుమ పట్టుకెళ్ళేవాళ్ళు.. ఇప్పుడేమో నాన్న చేతబడులు చేస్తున్నారని ప్రచారం మొదలెట్టారు. గ్రామంలో వాళ్ళంతా చెడ్డవారని కాదు మంచి వాళ్ళూ ఉన్నారు. వాళ్ళు మాకు బాసటగా నిలిచి 'పంతులుగారేమీ చేశార్రా. మనం అడిగి తేనేగదా ఆయన పూజలు చేయటం? మీ ఖర్మంగాలి చెడు జరిగితే ఆయన ఇంటిపైకి రావటం మంచిదికాదు" అని సర్ది చెప్పేవారు.

మా చెల్లి సునీత చాలా సెన్సిటివ్. నాన్న చేసే పూజలకు భయపడి తన స్నేహితురాండ్రు మా ఇంటికి రాకపోవటం, చదువు మానేసి ఇంట్లో కూర్చోవటంతో మౌనంగా ఉండి పోవటం. మానసికంగా కుంగిపోవటంతో మతి స్థిమితం పోగొట్టుకుంది. మా ఇల్లు మంటల్లో దగ్ధం కావటం కూడా దాని మతిభ్రమణానికి మరొక కారణం. ఎందరో డాక్టర్లకి చూపించాం. కానీ లాభం లేకపోయింది. ఇక ఏమీ చేయలేక చెల్లిని ఇంట్లోనే వుంచి జాగ్రత్తగా చూస్తున్నాం. ఇది చాలదన్నట్లు నాన్నకు పక్షవాతం వచ్చింది. మా పరిస్థితి మూలిగే నక్కపై తాటికాయపడినట్ల యింది. చెల్లి వైద్యానికీ, నాన్న మందులకీ డబ్బంతా ఖర్చయిపోయింది. నేను అప్పటికే అతికష్టం మీద ప్రయివేటుగా బి.ఏ. పాసై ట్యూషన్లు చెప్తూ ఇల్లు గడుపుకొస్తున్నాను. నాన్నకు నా సాయశక్తులా వైద్యసహాయం అందచేసినా ఫలితం లేకపోయింది, భవ బంధాలు తెంచుకుని ఆయన వెళ్ళిపోయారు. మేము జీవచ్ఛవాలుగా రోజులు వెళ్లబుచ్చుతు న్నాము. ఇదిరా సంగతి. రాజేష్! మా కుటుంబపు బాధలు వెళ్లగక్కి నీ మనస్సుకు కష్టం కలిగించి ఉంటాను. నీవేమో సంతోషంగా గడుపుదామని వస్తే" అని నిట్టూర్చాడు గోపాల్.

* * *

"రాజేష్! నిద్ర లేవరా. బారెడు పొద్దెక్కింది. నీవు వచ్చిన వేళావిశేషం నాకు పొద్దుటే చాలా కాలంగా ఎదురుచూస్తున్న శుభవార్త తెలిసింది. మా ఊళ్ళో ఒక మందుల ఫ్యాక్టరీ పెడ్తున్నారు. దాని కోసం మా స్థలాలు కూడా తీసుకున్నారు. స్థానికులకు, ముఖ్యంగా స్థలాలిచ్చిన మాకు ఉద్యోగాలిస్తామన్నారు. మాకు ఆర్డర్లు డిస్పాచ్



# ఆడవాళ్లూ మీకు జోహార్లు



కాకాని కమల

## మరో కలికితురాయి

స్త్రీ ఔన్నత్యాన్ని కీర్తించేవిధంగా ఎందరో స్త్రీరత్నాలు ఎన్నో రంగాల్లో రాణిస్తున్నారు. అలాంటి వారిలో భారత రిజర్వుబ్యాంకుకి ప్రప్రథమ మహిళా డిప్యూటీ గవర్నరుగా కె.జె. ఉదేషి నియామకం స్త్రీలకి మరో కలికి తురాయి.

బ్యాంకింగ్ రంగమే ఎంతో క్లిష్టం అయినది. అందునా రిజర్వుబ్యాంకు అంటే వేరే చెప్పేదేముంది? అలాంటి ఆర్.బి.ఐ.కి డిప్యూటీ గవర్నర్‌గా శ్రీమతి ఉదేషి వచ్చారంటే మహిళలందరికీ గర్వించదగ్గ అంశంగా అభివర్ణించవచ్చు. అయితే ఏదో కోటా కింద మినహాయింపులతో ఆమె ఆ పదవి అందుకో లేదు. తన శక్తి సామర్థ్యాలతో ప్రతిభా పాటవాలతో ఆ పదవిని అలంకరించిన తొలి మహిళ కావటం విశేషం. మరి శ్రీమతి ఉదేషిగారికి జోహార్లు చెపుదామా? ☆



చేశారని రేపోమాపో చేతికందుతాయని ఇప్పుడే ఒక ఫ్రెండ్ చెప్పి వెళ్ళాడు.

"చాలా సంతోషంరా గోపాల్. ఇక నీకు ఖచ్చితమైన నెలజీతం వస్తుంది కాబట్టి నీ చెల్లికి మంచి వైద్యం చేయించవచ్చు. నువ్వు ఆర్థికంగా కొతవరకు నిలదొక్కుకోనూ వచ్చు".

ఉదయం 9 గంటలు కావస్తుండగా రాజేష్ సెలవు తీసుకున్నాడు.

* * *

తర్వాత నాలుగు రోజులకు అనుకున్నట్టుగా గోపాల్‌కు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు వచ్చాయి. మేనేజర్ పోస్టు, నెలకు నాలుగు వేలు జీతం. ఆ నాలుగువేలు గోపాల్‌కు నలభైవేలుగా అనిపించింది. రెండు వేలతో ఇల్లు గడుపుకుని మిగతా రెండువేలతో చెల్లికి వైద్యం చేయించవచ్చనుకున్నాడు గోపాల్.

ఫ్యాక్టరీలో మేనేజర్‌గా చేరాడు గోపాల్. వీలు చూసుకుని సునీతను చెన్నయ్‌కి తీసికెళ్ళి మంచి సైకియాట్రిస్ట్‌కు చూపించాడు. ఆయన వైద్యంతో సునీత మెల్లమెల్లగా కోలుకోసాగింది. ఆరు నెలల్లో మామూలు మనిషైంది సునీత. అంతవరకు సునీత కోసం గోపాల్ తన పెళ్ళిని గూర్చి ఆలోచించను గూడా లేదు. ఇక సునీతకు స్వస్థత చేకూరింది కాబట్టి ముందు ఆమెకు పెళ్ళి చేయాలని నిర్ణయించుకున్నాడు గోపాల్. ఆ నిర్ణయానికి తల్లి గూడా సంతోషించింది. గోపాల్ ఫ్యాక్టరీలో మంచిపేరు తెచ్చు కున్నాడు ఆరు నెలల్లో. నిశ్చింతగా రోజులు గడుస్తున్నాయి. సునీతకు తగిన సంబంధం సెటిల్ కాలేదని కాస్త చింత తప్ప.

శ్రీకొలనులో స్కూలు టీచరుగా మోహన్‌రావు వచ్చాడు. ఆయనతో వాళ్ళమ్మ, చెల్లి, సుమతి, ఇంకో పసివాడూను. గోపాల్ పక్కింట్లోనే మోహన్‌రావు అద్దెకు చేరాడు. రెండు కుటుంబాల వాళ్ళు ఎంతో సఖ్యతగా ఉన్నారు. దురదృష్టం ఏమిటంటే పాతికేళ్ళు కూడా నిండని సుమతి కార్గిల్ యుద్ధంలో భర్తని పోగొట్టుకుంది. సుమతి పసివాడిలో భర్తను చూసుకుంటూ బతుకుతోంది.

సునీతకూ పక్కింట్లో చదువుకున్నవాళ్ళూ, తన యీడు అమ్మాయి వచ్చి చేరటంతో ఎంతో ఉల్లాసంగా ఉంది. కానీ సుమతి దుఃఖగాథ విన్న తర్వాత ఎంతో బాధపడింది. ఇద్దరూ సఖ్యంగా మెలగసాగారు. ఇద్దరి అభిరుచులూ కలిశాయి. సునీతను చూశాక ఆమె తనవదినైతే బాగుంటుందనిపించింది. సుమతి ఏం అనుభవించింది? భర్తతో గడిపింది కొంతకాలమే గదా!

సునీత ఆలోచనలో పడింది. తన అన్నయ్యకు సంస్కార భావాలున్నాయి. మొదట్నించి కొన్ని ఆదర్శాలకు అనుగుణంగానే జీవిస్తున్నాడు. కాబట్టి అన్నయ్యను సుమతితో పెళ్ళికి ఒప్పించటం కష్టమేమీ కాదు.

సుమతి తన అన్నయ్య మోహనరావును కదిపింది ఒకరోజు. "అన్నయ్యా! సునీత గురించి నీ అభిప్రాయం ఏమిటి?"

"ఎందుకమ్మా"

"సునీతను గూర్చి నీకు తెలుసుకదన్నయ్యా! తన కలుపుగోలుతనమూ, మర్యాద, మన్నన అన్నీ చూస్తే సునీతను నా వదినగా చేసుకుందామని ఉందన్నయ్యా!"అంది సుమతి.

"చూదమ్మా సుమతీ! ముందు నీకొక దారి చూపించాకే నేను పెళ్ళి చేసుకుంటా. నీ జీవితం ఆదవిగాచిన వెన్నెల కాకూడదు. అందుకే నీకు మళ్ళీ పెళ్ళి చేస్తాను. నీ జీవితం మోడువారగూడదమ్మా! నేను నీకు పెళ్ళిచేసే ప్రయత్నంలో ఉన్నానమ్మా"

"చూద్దాంలే అన్నయ్యా! నా సంగతి తర్వాత. ముందు నేనడిగినదానికి సమాధానం చెప్పు. సునీత నీకిష్టమేగదా?"

"సరేనమ్మా. ముందు సునీత అభిప్రాయం కనుక్కో. ఆ అమ్మాయికిష్టమైతే నాకు సమ్మతమే" అన్నాడు మోహనరావు.

సుమతి సునీత తల్లితో తన ఉద్దేశ్యం చెప్పగానే ఆవిడ ఉబ్బి తబ్బిబ్బయిపోయింది. ఈ శుభ వార్త గోపాల్‌కు తెలియగానే ఎంతో సంతోషించాడు. అంతా విన్న సునీత కలగచేసుకుని, "అమ్మా! నేనొకమారు అన్నయ్యతో మాట్లాడాలి. ఆ తర్వాతనే మోహనరావుగారిం టికి వెళ్ళి మిగతా విషయాలు మాట్లాడుకో వచ్చు" అంది.

"అన్నయ్యా! నీకు చాలా ఆదర్శాలున్నాయి గదా! అవి అమలుపరుస్తావు కదూ!"

"ఎందుకమ్మా నీకనుమానం?" అడిగాడు గోపాల్.

"అన్నయ్యా! నువ్వు సుమతిని వివాహం చేసుకుంటే బాగుంటుందని నా అభిప్రాయం. ఆవిడను గూర్చి నీకంతా తెలుసుగదా! తను కొద్దిరోజులు మాత్రమే భర్తతో కాపురం చేసింది. అతను దేశం కోసం ప్రాణాలర్పించాడు. నీ ఆదర్శాలకు రూపకల్పన ఇవ్వటానికి ఇదొక మంచి అవకాశం అన్నయ్యా!" అంది సునీత.

అంతవరకు సుమతిని గూర్చి అలాంటి అభిప్రాయం లేని గోపాల్ ఒక్కసారిగా ఆలోచనలో నిమగ్నమయ్యాడు. చెల్లి అన్నట్టుగా తన ఆదర్శాలకు సాకారమివ్వటానికి ఇదే సమయమనిపిస్తున్నది. ఆదర్శాలు పక్కన పెట్టినా, సుమతి నడవడి, గుణగణాలను గూర్చి

## పాఠకుల శీర్షిక

## మా ఇంట్లో చిచ్చరపిడుగు

హాల్లో కూర్చుని నేను, మా అమ్మాయి కబుర్లాడుకుంటున్నాము. దేవుని రూములో సైడు కిటికీలో నుంచి దట్టంగా పొగ వచ్చింది. దేవుని రూముకు ఎదురుగా వంటిల్లు. ఓసారి వంటింట్లో పొయ్యి పైన ఒక వేపుడు కూర పెట్టి పనిచేసే అమ్మాయిని కలియబెట్టమని చెప్పాను.

ఈ సందర్భంలో దట్టమైన పొగ చూసి వంటింట్లో ఏదో జరిగిందని పరుగెత్తుకుంటూ పోయి గ్యాస్ సిలిండరు ఆపేశాను. తర్వాత దేవుని రూము తలుపుకు వేసి ఉన్న కర్టెన్ ఎత్తి చూస్తే ఒక అలమర కింద గాడిపొయ్యి మండినట్లు మండుతోంది.

వెనుక పక్కకు పోయి మా ఇంట్లో బాడుగకున్నవారితో తగలబడుతోందంటూ అరిచి చెప్పాను. నా అరుపులు చూసి మా అమ్మాయి కూడా దగ్గరలో ఉన్న మావాళ్ళకు చెప్పడానికి పరుగెత్తింది.

అద్దెకున్నవాళ్ళు కరెంటు తీగ కట్టయి మండుతున్నదనుకున్నారు. ఇంటిలో అడుగుపెడితే షాకు కొడుతుందని భావించారు. పక్క సందు గుండా చిన్న పిల్లను, పని అమ్మాయిని రమ్మని పిలుచుకుని పోయారు.

నేను మాత్రమే అన్ని కుళాయిలూ తెరిచేసి నీళ్ళు పడుతూ స్వామీ కాపాడు, స్వామీ కాపాడంటూ నీళ్ళు గబగబా పోసి మంట ఆర్పేశాను. ఇంతలో దబదబమని ముఖద్వార తలుపులు తట్టారు. మా అమ్మాయి, వీధిలో ఉన్నవారంతా.

నేను వెంటనే పోయి తలుపు తెరిచాను. ఎందుకు తలుపు మూసి ఉందని మా అమ్మాయి అడిగింది. నేను మూయలేదే ఎలా తలుపు మూయబడిందని ఆలోచిస్తే వంట ఇంటిలో ఉన్న పనమ్మాయిని వంటింటి తలుపు మూసుకుని రమ్మని నేను చెబితే ఆ అమ్మాయి ముఖద్వారం తలుపు మూసేసి వెనుక వైపు ద్వారములో నుంచి బయటికి వెళ్ళిపోయింది.

ఈ సంఘటన ఎలా జరిగిందని పరిశీలించాక తెలిసింది. మా ఇంట్లో ఉన్న 'చిచ్చరపిడుగు' నా మనుమడు చేసిన పనని.

ఒక ప్లాస్టిక్ కారు ఎత్తుకొని దేవుని రూములో వెలుగుతున్న దీపాలతో ముట్టించాడు. అది భగ భగ మండింది. కింద వేస్తే మొజాయిక్ నేల నల్లగవుతుందని, అలమర కింద ఫైబర్ బేసిన్ ఒకటి పెట్టి ఉంచాము. దానిలో వేసేశాడు. అది మండుకొని గాడి పొయ్యిలాగ భగభగమని మండనారంభించింది. నేను నీళ్ళుపోసిన వెంటనే అది నారతో చేసిన బేసిన్ కాబట్టి నల్లగా దట్టంగా పొగ పైపైకి లేచి వీధుల వరకు తెలిసింది.

మా 'చిచ్చరబుడ్డి' చేసిన అల్లరితో మా ఇంటిముందు వీధి, వీధంతా పోగయ్యింది.

ఈ సంఘటన తలుచుకుంటే మాకిప్పటికీ నవ్వు వస్తూ ఉంటుంది.

**- వి. శ్రీదేవి, విల్లుపురం (తమిళనాడు)**

సునీత ఎప్పుడూ చెప్తూ ఉంటుంది. అమ్మకూ, సునీతకూ నచ్చితే, ఇక తనకభ్యంతరం దేనికి? మనస్ఫూర్తిగా ఒప్పుకున్నాడు.

సుమతి, సునీతల ప్రపోజల్స్ గూర్చి మోహనరావుతో ప్రస్తావించాడు గోపాల్. ఈ మాటలు విన్న మోహనరావుకు ఆనందంతో మాటలు రాలేదు. సునీత, గోపాల్‌ల మంచి తనానికి నివ్వెరపోయాడు. సుమతి జీవితంలో తిరిగి వసంతం వెల్లివిరుస్తుందని ఆనందంతో పొంగిపోయాడు మోహనరావు.

"సుమతీ! గోపాల్ నిన్ను పెళ్ళాడటానికి ఇష్టపడుతున్నాడమ్మా! అతను ఆదర్శభావాలు కలవాడు. నీ జీవితానికి ఒక గమ్యం ఏర్పడుతుంది. పైగా నా మేనల్లుడికి నాన్న దొరుకుతాడు. నీకు సమ్మతమేకదా అమ్మా!" అన్నాడు మోహనరావు.

"సరే అన్నయ్యా! కానీ ఒక షరతు. ముందు సునీతతో నీ పెళ్ళి కావాలి. తర్వాత మీరిద్దరూ పీటల మీద కూర్చుని నా పెళ్ళి జరపాలనేది నా కోరిక."

"సరే సుమతీ! నీ షరతుకు నే ఒప్పుకుం టున్నా"

మంచి ముహూర్తం దొరకటంతో పదిరోజుల్లోపే మోహనరావుకూ సునీతకు వివాహమై పోయింది. గోపాల్ మనసంతా ఆనందంతో నిండిపోయింది.

* * *

ఒక రోజు సాయంత్రం పసివాడితో సుమతి గోపాల్ ఇంటికి వచ్చింది. అంతకాలం పరిచయమున్నా సుమతి గోపాల్‌ను వంటరిగా ఎప్పుడూ కలవలేదు. ఆశ్చర్యంతో గోపాల్ లేచి సుమతిని కూర్చోమన్నాడు.

సుమతి కూర్చుంటూ "గోపాల్‌గారూ! మీతో ఒకటి రెండు విషయాలు మాట్లాడాలని వచ్చాను" అంది.

"నిస్సంకోచంగా మాట్లాడండి" అన్నాడు గోపాల్.

"మరి సునీత చెప్పిందనీ, మీ ఆదర్శాల కోసం నన్ను చేసుకోవాలనుకుంటున్నారా? నా పైన జాలితోనా? లేదా మనస్ఫూర్తిగా ఇష్టపడుతున్నారా? నా బాబుకు తండ్రిగా వుంటానికి మీకు సమ్మతమేనా? అన్నీ ఆలోచించి ఒక నిర్ణయానికి వస్తే మంచిది.

తర్వాత పశ్చాత్తాపపడితే ప్రయోజనం ఉండదు కదా! నేనిలా నిష్కర్షగా నిలదీస్తున్నానని భావించకండి. అధికంగా మాట్లాడి మిమ్మల్ని నొప్పించి ఉంటే క్షమించండి" అంది సుమతి.

"అలాంటిదేం లేదు సుమతీ, నేను నిన్ను నిజంగానే ఇష్టపడుతున్నాను. నీ బాబుకు తండ్రి కావడానికి సిద్ధంగా ఉన్నాను. నిస్సంకోచంగా నా జీవితంలోకి నిన్ను ఆహ్వానిస్తున్నా" అన్నాడు గోపాల్. ☆

